హైదరాబాద్ వార్త

# అందరికి కంటి వెలుగు

- విస్తృత ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- 91 వార్డుల్లో 125 బృందాలు ఏర్పాటు
- పరీక్షలు చేసి అద్దాలు పంపిణీకి చర్యలు
- జనాభాకు అనుగుణంగా వైద్య బృందాలు



హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త: గ్రేటర్ పరిధిలో కంటి వెలుగు కార్యక్రమానికి ఆరోగ్యశాఖ ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది. రేపటి నుంచి రెండోవిడత కార్యక్రమం మొదలుకానుండటంతో హైదరాబాద్‌తోపాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే 45.34 లక్షల జనాభా ఉండగా ఇందులో 8-10 లక్షల మంది స్క్రీనింగ్ చేసుకునే అవకాశం ఉంది. జిల్లాల్లోని 91 వార్డుల్లో 125 బృందాలు ఏర్పాటు చేశారు. పిల్లల నుంచి పెద్దలవరకు ఆయా కేంద్రాలకు వెళ్ళి ఉచితంగా ఉంటి పరీక్షలు చేయించుకునే వీలు కల్పిస్తున్నారు. గ్రేటర్‌లోని అన్ని వార్డు కార్యాలయాలతోపాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ఆయా మున్సిపాలిటీ వార్డులు, శివార్లలో పంచాయితీ కార్యాలయాలు, పాఠశాలల్లో ఈకేంద్రాలు అందుబాటులో ఉంచారు. ప్రతి బృందంలో ఒకవైద్యుడు ,8మంది సిబ్బంది ఉంటారు. అందులో ఒక అప్టోమెట్రిస్ట్, ఒక సూపర్‌వైజర్, ఇద్దరు ఏఎన్‌ఎంలు, ముగ్గురు ఆశా వర్కర్లు, ఒక కంప్యూటర్ ఆపరేటర్ ఉంటారు. పరీక్షలు అనంతరం అవసరమైన వారికి మందుల, చుక్కల మందు, కళ్ల అద్దాలు ఉచితంగానే అందిస్తారు. ఇందకు ఒక్కో జిల్లాకు 2లక్షల వంతున రీడింగ్, ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేస్తారు. రీడింగ్ అద్దాలు అదేరోజు అందిస్తారు.ప్రిస్క్రిప్షన్ అద్దాలు నెలరోజుల్లో అందిస్తామని అధికారులు చెబుతున్నారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి..** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, చీఫ్ సెక్రటరీ శాంతాకుమారి దిశా నిర్దేశం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఆర్డీవోలు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జనవరి 18వ తేదీన సిఎం కెసిఆర్ ఖమ్మంలో రెండోవిడత కంటి వెలుగు లాంఛనంగా ప్రారంభిస్తారని.. ఈనెల 19న జిల్లాల్లో కంటి వెలుగు శిభిరాలు ప్రారంభించడం జరుగుతుందని మంత్రి చెప్పారు. 19వ తేదీ ఉదయం 8.45 వరకు తప్పనిసరిగా బృందాల సభ్యులు క్యాంపు లొకేషన్లో చేరుకోవాలన్నారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపు ఎప్పుడు నిర్వహిస్తారు అనే సమాచారాన్ని ముందుగానే ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా ప్రజలు క్యాంపుల్లో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వైద్య బృందానికి క్యాంపు నిర్వాహణ కోసం అవసరమైన సామాగ్రి మందులు, కళ్లద్దాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంటి వెలుగు శిభిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తీసుకుని వచ్చే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలన్నారు. కంటి పరీక్షజరిగిన వెంటనే అవసరం ఉన్నవారికి కళ్లజోళ్లను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటి, వైద్య ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

# భారత్, కివీస్ వన్డే మ్యాచ్‌కు ఉప్పల్ స్టేడియం ముస్తాబు

## కివీస్ క్రీడాకారుల ప్రాక్టీస్.. నగరంలో క్రికెట్ ఫీవర్



ఉప్పల్‌లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్న న్యూజిలాండ్ క్రీడాకారులు

ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త : భాగ్యనగర్‌లో మరోసారి క్రికెట్ ఫీవర్ మొదలైంది. హైదరాబాద్ ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 18వ తేదిన భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య వన్డే మ్యాచ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో కివీస్ టీమ్ సోమవారం స్టేడియంకు చేరుకుంది. తాజ్ కృష్ణ హోటల్‌లో బస చేసిన న్యూజిలాండ్ టీమ్ జట్టు సోమవారం సాయంత్రం ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ప్రాక్టీస్ చేసింది. ఉప్పల్‌కు చేరుకున్న న్యూజిలాండ్ క్రీడాకారులను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా ఈనెల 18న ఉప్పల్‌లో తొలి మ్యాచ్ నిర్వహిస్తున్నారు. ఇందు కోసం టీమిండియా సోమవారం సాయంత్రం ప్రాక్టీస్ ప్రారంభించింది. మరోవైపు వన్డే మ్యాచ్‌కు సంబంధించి టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. ఆన్‌లైన్‌లో విడుదల చేసిన కొద్ది సేపటికే మ్యాచ్ టిక్కెట్లు అయిపోయాయి. టిక్కెట్లు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన అభిమానులు ఎల్‌బి స్టేడియం, గచ్చిబౌలి స్టేడియంలో టిక్కెట్లు తీసుకోవాలని హెచ్‌సిఏ ప్రకటించింది. టీమిండియా, కివీస్ మధ్య మూడు వన్డేలు, మూడు టీ20లు జరుగనున్నాయి. భారత్, కివీస్ మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ స్టేడియం వద్ద భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. స్టేడియం రహదా రులను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కొద్ది రోజుల క్రితం వేసిన డ్రైనేజీ పైప్‌లైన్ గుంతలు పూడ్చి కొత్త బిటి రోడ్డు వేశారు. ఉప్పల్‌లో మ్యాచ్ ఈనెల 18న మధ్యాహ్నం 1.30గంటల నుంచి ప్రారంభం అవుతుంది. మొత్తం 29417 టిక్కెట్లు విక్రయిస్తున్నట్లు హెచ్‌సిఏ పేర్కొంది. వీటిలో ప్రారంభ ధర రూ.850 ఉండగా, కార్పొరేట్ బాక్స్ టిక్కెట్ రేట్లు 20వేల వరకు ఉన్నాయి. రూ. 850, రూ.1000, రూ.1250, రూ.1500, రూ.2500, రూ.5000, రూ.7500, రూ.9వేలు, రూ.10 వేలు, కార్పొరేట్ బాక్స్ రూ.20650 ధర నిర్ణయించారు.

**టిక్కెట్ల విక్రయాల్లో మళ్లీ గందరగోళం..**

ఉప్పల్‌లో జరు గనున్న భారత్, కివీస్ వన్డే మ్యాచ్ టిక్కెట్ విక్రయా లకు సంబంధించి హెచ్‌సిఏ అధికారులు పాత పద్దతిలోనే విక్రయాలు చేపట్టారు. గత ఏడాది సెప్టెంబర్ 22న భారత్, అస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన టి20 మ్యాచ్ టిక్కెట్ల విషయంలో సికింద్రాబాద్ జింఖానా మైదానంలో తొక్కిసలాట జరిగి ఏడుగురు గాయాలకు గురైన విషయం తెలిసిందే. గతంలో టిక్కెట్ల విక్రయాలపై హెచ్‌సిఏ అధికారులపై తీవ్ర విమర్శలు వచ్చాయి. పరిమిత సంఖ్యలో ఆఫ్‌లైన్‌లో టిక్కెట్ల విక్రయాలు చేసి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న హెచ్‌సిఏ తిరిగి అదే పద్దతి అవలం భిస్తోంది. ప్రతి రోజు ఆరు నుంచి ఏడు వేల టిక్కెట్లు ఆన్‌లైన్ల లో విక్రయా లు చేపడుతున్నట్లు ప్రకటించినా ఆచరణలు అమలు కావడం లేదు. ఆన్‌లైన్‌లో ఆరగంటలోనే టిక్కెట్లు అయిపోయినట్లు చూపిస్తున్నాయని అభి మానులు పేర్కొంటున్నారు. టిక్కెట్లను హెచ్‌సిఏ పెద్దలు, రాజకీయ పార్టీల నేతలు బ్లాక్ చేసినట్లు విమర్శలు ఉన్నాయి. బడాబాబులకే టిక్కెట్లు అందు బాటులో ఉంచి అభిమానులను మొండి చేయి చూపిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.


ట్యాంకబండు నీటిలో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న అతిపెద్ద వాటర్ ఫౌండెన్‌ను ఏర్పాటు పనులు చురుకుగా కొనసాగుతున్నాయి

## పిలిచారు.. కత్తులతో దాడి చేసి..
# హత్య చేశారు

మెహిదీపట్నం, జనవరి 16, ప్రభాతవార్త : పథకం ప్రకారం నడిరోడ్డు మీదనే కత్తులతో దాడిచేసి హత్యచేసిన సంఘటనా లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బోడుప్పల్ ప్రాంతానికి చెందిన మహ్మద్ కుమారుడు మహ్మద్ ఖలీమ్ (20) షాపులో సూపర్‌వైజర్. అయితే గత ఆరు నెలల క్రితం గోల్కొండ ప్రాంతంలో బంధువులైన అనీఫ్ కూతురిని ప్రేమించాడు. అంతలోనే అమ్మాయి బంధువులు వేరే వ్యక్తిని చూసి పెండ్లి ముహుర్తం పెట్టుకున్నారు. అయితే పెళ్లి ముహుర్తానికి నాలుగు రోజుల ముందుగా ప్రేమించిన అమ్మాయితో ఖలీమ్ బొంబాయికి తీసుకెళ్లి పెళ్లి చేసుకుని నగరానికి వచ్చాడు. ఈ క్రమంలో బోడుప్పల్‌లో ఉంటున్నారు. అయితే కొన్ని రోజుల క్రితం గోల్కొండ లోని ఖలీమ్ బంధువులు కలుపుగోలుగా ఉండి పిలిచారు. ఈ క్రమంలో ఖలీమ్ వరుసకు మేనత్త సునయా ఫాతిమా ఫోన్‌చేసి మీరు గోల్కొండలో ఉండవచ్చుకదా అని, అద్దెకు రూం చూస్తాము రండి అని ఆదివారం సాయంత్రం పిలిచింది. ఈ క్రమంలో రాత్రి 9:40 గంటల ప్రాంతంలో ఖలీమ్ గోల్కొండ ప్రాంతానికి వచ్చాడు. మోతి దర్వాజ వద్ద రూం చూద్దామని వెళ్ళి అక్కడే నడిరోడ్డు పైనే కత్తులతో దాడి సంఘటనలో ఖలీమ్ మృతి చెందాడు. ఖలీమ్ బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇష్టం లేని పెళ్లి చేసుకున్నాడని ఇంటికి పిలిచి అనీఫ్ కుమారులు హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. త్వరలో నిందితులను పట్టుకుంటామని ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## భవనంపై నుంచి దూకి వివాహిత ఆత్మహత్య



కెపిహెచ్‌బికాలనీ, జనవరి 16, ప్రభాతవార్త : భర్తతోపాటు అత్తమామల వేధిపులు తాళలేక మానసిక వేదనకు గురైన ఓ మహిళ భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీలో పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కెపిహెచ్‌బి కాలనీ మెజిస్టిక్ హోమ్స్ ఫ్లాట్ నెంబర్ 910, 9వ ఫ్లోర్‌కు చెందిన రామ వెంకటలక్ష్మి గణపతుల స్వాతికి కాకినాడలోని సామర్లకోటకు చెందిన శ్రీధర్‌తో వివాహం జరిగింది. వివాహం అనంతరం కెపిహెచ్‌బి కాలనీలో భార్యభర్తలు ఇద్దరు నివాసం ఉంటున్నారు. అయితే 2016లో తేజస్ అనే బిడ్డకు జన్మనిచ్చిన తరువాత భర్త శ్రీధర్ మానసికంగా అస్వస్థతకు గురైనట్లు పోలీసులు తెలిపారు. దీంతో తరచూ భర్తతోపాటు అత్తమామలు వేధింపులకు గురి చేయడంతో స్వాతి మానసిక వేదనకు లోనవుతూ వచ్చింది. తరచూ వేధింపులకు గురి చేయడంతో మానసిక వేదకులోనైన స్వాతి (38) ఆదివారం రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో తాను ఉంటున్న భవనంపై నుండి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో భరత దిలీప్ కుంటుంబ సభ్యులు వేధింపులకు గురిచేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కుక్కదాడి నుంచి తప్పించుకోబోయి.. బిల్డింగ్‌పై నుంచి దూకి
# స్విగ్గీ డెలివరీ బాయ్ మృతి

హైదరాబాద్, జనవరి 16,ప్రభాతవార్త: బంజారాహిల్స్‌లో విషాదం నెలకొంది. పెంపుడు కుక్కదాడి చేసేందుకు యత్నించడంతో దాన్నుంచి తప్పించుకునే క్రమంలో స్విగ్గీ డెలివరీ బాయ్ మూడో అంతస్తు నుంచి కిందపడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలైన డెలివరీ బాయ్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్‌నం.12లోని శ్రీరాం నగర్‌కు చెందిన మహ్మద్ రిజ్వాన్ (23) మూడేళ్లుగా స్విగ్గీస్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 9వ తేదీ రాత్రి పదిన్నర ప్రాంతంలో బంజారాహిల్స్ రోడ్‌నం.6లుంబినీ రాక్ కాజిల్ అపార్ట్‌మెంట్స్‌లోని మూడో ఫ్లోర్‌లో ఉంటున్న శోభన నాగానికి ఫుడ్ పార్సిల్ డెలివరీ ఇచ్చేందుకు వెళ్లాడు. ఫ్లాట్ వద్దకు వెళ్ళి డోర్ కొట్టగానే ..లోపల నుంచి శోభనకు చెందిన జర్మన్ షెఫర్డ్ కుక్క అతడి మీదకు వచ్చింది. దీంతో భయాందోలనకు గడురైన రిజ్వాన్ కిందకు పరుగులు పెట్టాడు. ఈక్రమంలో రెయిలింగ్ మీద నుంచి కిందపడిన రిజ్వాన్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఫ్లాట్ యజమానికి స్థానికుల సాయంతో అతడిని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈఘటనకు కారణమైన శోభ నాగానిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


## అనాధ మానసిక వికలాంగునికి మాతృదేవోభవ అంత్యక్రియలు


అనాధకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న గట్టు గిరి

సరూర్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త: తీవ్ర అస్వస్థతతో మృతి చెందిన మానసిక వికలాంగుడైన అనాథకు నాదర్‌గుల్ మాతృదేవోభవ ఆశ్రమం దహన సంస్కారాలు నిర్వహించింది. మానసిక వికలాంగుడైన వెంకటేశ్ దుర్భరమైన స్థితిలో దిల్‌సుఖ్‌నగర్‌లో సంచరిస్తుండడంతో ఇటీవల స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు నాదర్‌గుల్ మాతృదేవోభవ ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరి ఆశ్రమానికి చేర్చాడు. అయితే వెంకటేశ్ ఆరోగ్యం క్షీణించడంతో సోమవారం మృతి చెందాడు. ఈ మేరకు గట్టు గిరి సాంప్రదాయబద్ధంగా వెంకటేశ్‌కు అంత్యక్రియలు చేసి మానవత్వం చాటుకున్నాడు.

# తూకాల్లో దగా.. మాంసంలో మోసం

**మాంస ప్రియులను నట్టేట ముంచుతున్న వ్యాపారులు • కిలో కొంటే వచ్చేది 850 గ్రాములే**



హైదరాబాద్, జనవరి 16,ప్రభాతవార్త: మాంసానికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని కొంతమంది వ్యాపారులు తూకాల్లో మోసాలకు పాల్పడుతూ మాంసంప్రియులను నట్టేటా ముంచుతున్నారు. అంతేకాకుండా కొంత మంది అనారోగ్యంతో ఉన్న,చనిపోయిన మేకలు, గొర్రెలను తీసుకువచ్చి వాటిని వధించి విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారు. గత కొంత కాలంగా జంట నగరాల్లోనిపలు ప్రాంతాల్లో మాంసం విక్రేతలు మోసాలకు పాల ్పడుతున్నారు. మాంసం తూకం వేయడానికి ఎలక్ట్రానిక్ తూకాలను (వేయింగ్ మిషన్) ఏర్పాటు చేసుకోవాలని తూనికలు కొలతల శాఖ అధికారులు ఆదేశించినా దుకాణాదారుల్లో చాలామంది మామూలు తూకాలు( తరాజు) వాడుతున్నారు. అలాగే తూకాల్లో బాట్లు నిర్ణీత గడువు ముగిసినప్పటికీ వాటిని కొత్తగాముద్రించి వాడటానికి దుకాణాదారులు ఆసక్తి చూపడంలేదు. మాంసం గిరాఖీ ఎక్కువగా ఉండే ఆదివారం, పండుగరోజుల్లో ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. నగరంలో ఎక్కువ శాతం ఆదివారం రోజునే మాంసప్రియులు మాంసాన్ని కొనుగోలు చేస్తారు. ఇదే అదునుగా భావిస్తున్న వ్యాపారులు అందినకాడికి దోచుకుంటూ వినియోగదారులను మోసం చేస్తున్నారు.

ఇటీవల తూనికలు కొలతల అధికారులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో గల చికెన్,మటన్,షిష్ షాపుల్లో విస్తృత దాడులు నిర్వహించగా మాంస వ్యాపారుల అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఎలక్ట్రానిక్ కాంటాపై తూకం వేసి కిలో(1000 గ్రాములు) మాంసం కొనుగోలు చేసిన ఓ వినియోగదారుడకి తన చేతికి అందే సరికి అది తక్కువగా కనుబడటంతో వేరొక కాంటాపై కొలిచిచూడగా అది 850గ్రాములుగానే కనబడింది. దీంతో ఆవినియోగదారుడు తాను తూక ంలో మోసపోయానని గుర్తించి తూనికలు కొలత అధికారులకు వాట్సప్ ద్వారా తెలియజేసాడు. దీంతో ఆమాంసం దుకాణాలపై అధికారులు దాడులు నిర్వహించగా తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నట్లు తేలడంతో వారిపై కేసులు నమోదు చేసారు. ఇలా నగరంలోని చాలా దుకాణాల్లోని వ్యాపారులు వినియోగదారుల జేబులకు చిల్లుపెడుతూ అందినకాడికి దోచుకుంటున్నారు. ఎలక్ట్రానిక్ కాంటాల్లో తక్కువ తూకం సెట్టింగ్ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల నగరంలోని అంబర్‌పేట్,యూసఫ్‌గూడ, ఫలక్‌నుమా, సికింద్రాబాద్ ప్రాంతంలో తూనికలు కొలతల అధికారులు దాడులు నిర్వహించికేసులు నమోదు చేశారు. కిలో మాంసానికి 100గ్రాములు తక్కువగా తూకం వేస్తున్నట్లు గుర్తించారు.ఎలక్రానిక్ కాంటాపై 900గ్రాముల చికెన్ పెడితే 1000గ్రాములు ఉన్నట్లుగా డిస్‌ప్లేలో చూపిస్తుంది. ఆదే 1000గ్రాముల చికెన్ పెడితే 1100గ్రాములుగా చూపిస్తుంది. దీంతో ఆదుకాణదారుడు 100గ్రాములు ట్యాంపరింగ్‌కు పాల్పడినట్లు గుర్తించారు.10కిలోల చికెన్‌కు కిలో చికెన్ తక్కువగా వస్తున్నట్లు పసిగట్టారు.దీంతో ఆ దుకాణాలపై కేసులు నమోదు చేశా రు. మరో ఆరుగురు దుకాణదారులు వేయింగ్ మెషన్‌లు రెన్యూవల్ చేయకుం డానే వినియోగిస్తున్నట్లు గుర్తించారు. తూకంలో మోసాలకు పాల్పడుతున్నట్లు వినియోగదారులు తమదృష్టికి తీసుకురావాలని వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలుపుతున్నారు.

### కనుమరోజు
## భారీగా నాన్‌వెజ్ అమ్మకాలు
**సిటీలో మటన్, చికెన్‌కు జోరుగా గిరాఖీ**

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త: నగరంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం కనుమకావడంతో నాన్‌వెజ్‌కు డిమాండ్ భారీగా పెరిగింది. తెల్లవారుజాము నుంచే నాన్‌వెజ్ షాపుల వద్ద జనం క్యూ కట్టారు. ఆదివారంతో పోలిస్తే సోమవారం గిరాకీ ఎక్కువగా ఉంది. పలు ప్రాంతల్లో ముక్కకోసం రెండుగంటలకు పైగా క్యూలైన్‌లోనే నిల్చుని ఉన్నామని నాన్‌వెజ్ ప్రియులు తెలిపారు. ముఖ్యంగా పంజాగుట్టలోని చికెన్, మటన్ షాపుల వద్ద భారీగా క్యూలైన్లు కనిపించాయి. ఇతర ధరల విష యానికొస్తే మాములు రోజుల్లో మాదిరిగానే ఉన్నాయని అన్నారు.

# ముదిరాజ్ కులస్తుల డిమాండ్ల సాధనకు కృషి చేస్తాను

## ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ హామీ


ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న జగన్‌మోహన్‌రావు, యాదగిరి తదితరులు

సైఫాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: రాష్ట్రంలోని లక్షలాది మంది ముదిరాజ్ కులస్తుల సమస్యలను ప్రభుత్వాలు పట్టిం చుకోవడం లేదని సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం, తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం ప్రతినిధి బృందాలు బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి)కి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు సోమవారం నాడిక్కడ ఆ సంఘాల ప్రతినిధులు (బిఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను బిసి 'ఎ' జాబితాలో చేర్చేందుకు, ఇతర డిమాండ్లు అమలు కోసం తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కె.జగన్‌మోహన్ రావు, పుట్టి యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తుల సంక్షేమం కోసం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముదిరాజ్ కులస్తులను బిసి 'ఎ' జాబితాలో చేర్చుతూ జివో నెంబరు 15ను జారీ చేయడం జరిగిందని, కాని ప్రస్తుతం ఆ జివో అమలు జరగడం లేదని విచారం వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలపై పూర్తి హక్కులను ముదిరాజ్‌లకు ఇవ్వాలని, చేపల వేటకు వెళ్ళేటప్పుడు ఇతర కులాలవారు తమపై దాడులు చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ముదిరాజ్ కులస్తులు పండ్ల తోటలను పెంచుకోవడానికి ఒక్కొక్క కుటుంబానికి ఐదు ఎకరాల భూమిని కేటాయిం చాలని, ముదిరాజ్ మత్స్య కార్మికులకు 5 వేల రూపాయలు పెన్షన్‌తోపాటు బీమా సౌకర్యం కల్పించాలని వారు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను కోరారు. పై డిమాండ్ల సాధన కృషి చేయాలని వారు ఆయన్ని కోరారు. ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన వారిలో ఆ సంఘాల రాష్ట్ర నాయకులు తూర్పు రాంచందర్ ముదిరాజ్, బండి కృష్ణముదిరాజ్, విశ్వేశ్వర ముదిరాజ్, బిక్షపతిముదిరాజ్, వెంకటేష్‌ముదిరాజ్, శివముదిరాజ్, సి.హెచ్.బాబన్న పాల్గొన్నారు.

# శిల్పారామంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు


అబ్బురపరిచిన గంగిరెద్దు విన్యాసాలు

గచ్చిబౌలి, జనవరి 16 ప్రభాతవార్త : గంగిరెద్దుల విన్యాసాలు... హరిదాసుల సంకీర్తనలు... జంగమదేవరుల వేషదారణ... డోలు వాయిద్యాలు... యక్షగాణాలు.. రంగురంగుల రంగవల్లికలతో శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. తెలుగు సంస్కృతి సాంప్రదాయాల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతూ పల్లెవాతావరణాన్ని మరపించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే శిల్పారామంలో ప్రతియేటిలాగే ఈ దఫా సంక్రాంతి సంభరాలను అత్యంత వైభంగా నిర్వహించారు. నగరం శివారు ప్రాంతాల సందర్శకులతో పాటు ఐటి ఉద్యోగులు సైతం అధిక సంఖ్యలో తరలివచ్చి సంక్రాంతి సంబరాలను తిలకించారు. మూడు రోజులపాటు కొనసాగిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగిమంటలు కూడా వేసి మన సాంప్రదాయాన్ని చాటారు. శిల్పారామం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎద్దులబండిని ఎక్కిన మహిళలు గ్రామాల్లో ఉన్న అనుభూతిని పొందారు. బుడబుక్కలు, జంగమదేవరులు, హరిదాసులు, పిట్టల దొరలు, ఎరుకలసాని వేశాలు సందర్శకులను ఆకర్షించాయి. సంక్రాంతి సందర్భంగా శిల్పారామంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని సందర్శకులు ఆనందం వ్యక్తంచేశారు. సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు గతంలో తాము ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఊళ్లకు వెళ్లేవాళ్లమని, ప్రతియేటా శిల్పారామం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు తమ కుటుంబ సభ్యులందరికీ ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తున్నాయన్నారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..** సంక్రాంతి సంబరాలలో భాగంగా శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చంద్రశేఖర్ శిష్యబృందం ప్రదర్శించిన శ్రీగోదా కళ్యాణం కూచిపూడి నృత్యరూపకం ఆకట్టుకుంది. సోమవారం కనుమ పండుగ సందర్భంగా కర్ణాటక రాష్ట్రం తుంకూర్ నుంచి వచ్చిన భరతనాట్య గురువులు డాక్టర్ సాగర్ శిష్యబృందం ప్రదర్శించిన భరత నాట్య నృత్యరూపాలు ఎంతో ఆలరించాయి. ప్రముఖ నర్తకి నేహాసింగ్ శిష్యబృందం ప్రదర్శించిన జానపద, ఫ్యూషన్, ఇండియన్ కాంటెంపరరీ నృత్య ప్రదర్శనలు సందర్శకులను అబ్బురపరిచాయి.


శిల్పారామంలో ఎద్దుల బండిపై విహరిస్తున్న సందర్శకులు




ఆకట్టుకున్న కళాకారుల నృత్య ప్రదర్శనలు

## పిజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాలిపటాలు పంపిణీ

ఖైరతాబాద్, జనవరి 16, ప్రభాతవార్త : సంక్రాంతి పర్వదినం సందర్భంగా బస్తీల, కాలనీలకు చెందిన వారందరికి పిజెఆర్ ఫౌండేషన్ ద్వారా చైర్మన్ టి.పిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పొరే టర్ పి. విజయారెడ్డి గాలిపటాలను ఉచితంగా పంపిణీచేశారు. చిన్నారులు, యువకులు, కొందరు పెద్దలు పలువులు అభిమానులు పి.విజయారెడ్డి పిజెఆర్ పేరుతో గల గాలిపటాలను ఉచితంగా పంపిణీ చేసింది. ప్రతియేటా మాదిరిగానే తండ్రి పేరున పతంగులను పంపిణీ చేయడం షరామామూలేనంటున్నారు కొందరు. ఇదిలా ఉండగా, సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడ చూసిని ఇండ్ల ముందర రకరకాల గంగులతో ముగ్గురు పోటీలు పడివేసినట్లయింది. ఇలా ఇండ్ల ముందర ప్రతి ఒక్కరు హాప్పీ సంక్రాంతి అని కొందరు హ్యాప్పీ పొంగల్ అంటూ మహిళలు వేసిన ముగ్గుల పక్కన రాయడం చూపరులను ఆనందింపచేసింది.

## సంక్రాంతి పండుగకు ముగ్గులే ప్రత్యేక ఆకర్షణ

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న



ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సాయన్న, మర్రి రాజశేఖర్‌రెడ్డిలు

కంటోన్మెంట్, జనవరి 16 ప్రభాతవార్త : తెలుగుజాతి సంస్కృతి సంప్రదాయాలకు ముగ్గులు ప్రాణంపోస్తాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి. సాయన్న అన్నారు. కంటోన్మెంట్‌లోని నాలుగవ వార్డు పికెట్ హరిజన బస్తీలో జరిగిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగకు మహిళలు కొన్ని వారాల ముందునుంచే ముగ్గుల కోసం ఏర్పాట్లు జరుపుకుంటారని చెప్పారు. అనంతరం పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్. శ్రీనివాస్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు నళినికిరణ్, నేతలు పనస సంతోష్, గంగారామ్, ముప్పిడి మధుకర్, నివేదిత, వెంకటేష్, సధానంద్‌గౌడ్, భాస్కర్, పద్మా పాల్గొన్నారు.

## 25 సంవత్సరాలుగా మర్రి పేరుతో క్యాలెండర్.. వేసవిలో చలివేంద్రం

### గౌస్‌ను అభినందించిన మర్రి శశిధరరెడ్డి



షేక్‌గౌస్‌ను అభినందిస్తున్న మాజీ ఎన్ డి ఎంఎ ఉపాధ్యక్షులు మర్రి

బేగంపేట జనవరి 16, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి దివంగత మర్రి చెన్నారెడ్డిపేరిట సనత్‌నగర్ నియోజకవర్గం బీజేపీ నాయకుడు షేక్ గౌస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన (2023)సంవత్సర క్యాలెండర్ ను ఇటీవల జరిగిన మర్రి చెన్నారెడ్డి 104వ జయంతి సందర్భంగా ఇందిరాపార్క్ రాక్ గార్డెన్‌లో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. గడచిన 25 సంవత్సరాలుగా మర్రి చెన్నారెడ్డి పేరుతో వేసవిలో చలివేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసి బాటసారుల దాహం తీర్చడంతో పాటు మర్రి చెన్నారెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను క్యాలెండర్ రూపంలో రూపొందించడం పట్ల మర్రి శశిధరరెడ్డి గౌస్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గౌస్ మర్రి శశిధరరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ట్రాఫిక్‌పై పిల్లలకు అవగాహన



విధ్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీస్‌సిబ్బంది

తార్నాక, జనవరి 16 ప్రభాతవార్త: టీటీఐ బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆద్వర్యంలో రెయిన్‌బో హోంలో ట్రాఫి క్‌పై పిల్లలకు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హత కల్గిన వారు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే వారి పేరెంట్స్‌కు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. స్టాఫ్‌లైన్ ఫ్రీలెఫ్ట్, నూతన మోటార్ వాహన చట్టం 2019లో వచ్చిన మార్పుల గురించి వారికి అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో టీటీఐ బేగంపేట్ సిబ్బంది పద్మావతి, క్రిష్ణ, ఇంచార్జి జయతో పాటు పలువురు టీచర్లు, విధ్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు పిల్లలకు పండుగ సందర్భంగా స్వీట్లను పంపిణీ చేశారు.

## 2023 ఆంగ్ల సంవత్సరం కాలమానిని ఆవిష్కరణ

ఎల్.బి.నగర్, జనవరి 16 ప్రభాతవార్త: నాగోల్ డివిజన్ జైపురికాలని సంక్షేమ సంఘం చంద్ర రాజేశ్వర్‌రావ్‌భవన్‌లో శ్రీమాడెళేశ్వర రజక వృత్తి దారుల సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి రూపొందించిన 2023ఆంగ్ల సంవత్సరం కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవఅతిథిగా హాజరైన కాలనీ అధ్యక్షుడు శ్యామల యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం చేతి వృతిదారులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చేయూతనిస్తున్నపటికి కేంద్ర ప్రబుత్వం అవసరమైన నిధులు విడుదల చేయడంలేదన్నారు. పగిడిమర్రి శంకర్ అధ్యక్షతన జరికగిన ఈ కార్యక్రమంలో సాయి, పద్మ, పి.భాగ్య. పి.మంజుల, రేణుక, బి.మల్లమ్మ, భరతమ్మ, బి.సాయిలు, ఉమా పాల్గొన్నారు.

### శాలివాహన వాకర్స్ క్లబ్ అధ్యక్షుడిగా చల్లూరి రఘునందన్‌రెడ్డి

మలక్‌పేట, జనవరి 16 ప్రభాతవార్త: ముసారాంబాగ్ డివిజన్ శాలివాహన వాకర్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా చల్లూరి రఘునందన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహన వాకర్స్ క్లబ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించి ప్రమాణస్వీకారం చేస్తామని తెలిపారు నడకతో చక్కటి ఆరోగ్యం చేకూరుతుందన్నారు.

## ఘనంగా గోదా, రంగనాథస్వామి కల్యాణమహోత్సవం



స్వామి,అమ్మవార్ల కళ్యాణమహోత్సవంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, జనవరి16 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన గోదా రంగనాథస్వామి కళ్యాణమహోత్సవంలో సోమవారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి పాల్గొని స్వామివారికి పట్టు వ స్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని స్వామి,అమ్మవారిని వేడుకున్నానన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు రాజేశ్వరీ వెంగయ్యచౌదరి, ప్రణయ ధన్‌రాజ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారులకు గాలిపటాల పంపిణీ



గాలిపటాలనుఅంద చేసిన బిఆర్ఎస్ నాయకులు గడ్డం అశీష్‌కుమార్‌యాదవ్

అప్జల్‌గంజ్, జనవరి 16 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్స వాల మధ్య జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్ అన్నారు. పండుగను పురస్కరించుకుని చిన్నారులకు గాలిపటాలను అందచేశారు.

## పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై నేడు కార్యాచరణ

### దళిత నేత ఎస్.రాజు వస్తాద్

సైఫాబాద్, జనవరి 16 భ్రాతవార్త: పంజాగుట్ట చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికిగల కార్యచరణ రూపొందించడానికి ఈ నెల 17వ తేదీన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని దళిత సంఘాల నేత ఎస్.రాజు వస్తాద్ చెప్పారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, బిసి, ఎస్సీ, ఎస్టీ, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జైభీమ్ కార్యకర్తలు 2019 ఏప్రిల్ 12వ తేదీన పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విగ్రహాన్ని మరుసటి రోజునే జిహెచ్ఎంసి అధికారులు తొలగించడం జరిగిందని సోమవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. దీంతో దళిత సంఘాలు పెద్దఎత్తున సంవత్సరాల పాటు పోరాటాలు, ఆందోళనలు నిర్వహించాయని ఈ పోరాటాలను గమనించి అంబేద్కర్‌కు అవమానాలు జరిగినట్లుగా భావించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు తీవ్రంగా మనస్తాపం చెందడం జరిగిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. దీంతో హనుమంతరావు కాంస్య విగ్రహాన్ని తయారు చేయించి పంజాగుట్ట చౌరస్తాలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ప్రక్కనే అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టంచడానికి తీసుకురావడంతో పంజాగుట్ట పోలీసులు అడ్డుకుని గోషామహాల్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని రాజు వస్తాద్ ఆరోపించారు. దీంతో హనుమంతరావు న్యాయపోరాటం చేయగా కోర్టు ఆ విగ్రహాన్ని వి.హనుమంతరావు అప్పగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన వివరించారు. తిరిగి పంజాగుట్ట చౌరస్తాలో కాంస్య విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించడానికి అందరి సలహాలు, సూచనలు తీసుకోవడానికి, తగిన కార్యాచరణను రూపొందించడానికి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఈ సమావేశంలో హనుమంతరావు కూడా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

## నూతన ట్రస్ట్‌బోర్డు పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం



లక్ష్మణేశ్వర స్వామి దేవాలయం నూతన ట్రస్ట్‌బోర్డు పాలకమండలి సభ్యుల ప్రమాణం చేస్తున్న దృశ్యం

బేగంబజార్,జనవరి 16 ప్రభాతవార్త: పాత బస్తీ శివగంగా నగర్‌లోని అతి ప్రాచీనమైన శ్రీలక్ష్మణేశ్వర స్వామి దేవాలయ నూతన ట్రస్ట్‌బోర్డు పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం ఆలయ సన్నిధిలో జరిగింది.తెలంగాణ దేవాదాయ ధర్మాధాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.ఎన్.వి.సత్యనారాయణ సమక్షంలో ఎం. మహేష్,గిట్టి రమేష్, మాచునూరి రాజలింగం,కె.స్వరూప నాయక్,ఎ.శ్రీకాంత్‌లను ఆలయ ట్రస్టీలుగా,ఆలయ అర్చకులుగా ఎస్.వెంకట శ్రీకాంత్‌ను ట్రస్ట్‌బోర్డు ఎక్స్ఆఫిషియో సభ్యులుగా దేవాదాయ ధర్మధాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కె.సురేందర్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా మాచునూరి రాజలింగంను ఆలయ కమిటి చైర్మన్‌గా ప్రమాణీస్వీకారం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీలక్ష్మణేశ్వర స్వామిఆలయంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు సభ్యులతో ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. వచ్చే నెల ఫిబ్రవరి 18న జరిగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ట్రస్ట్‌బోర్డు సభ్యులతోపాటు భక్తుల సహాకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.మంత్రులు ఎన్.ఇంద్రకరణ్‌రెడ్డి ,మహాముద్‌అలీ, ఎం.సీతారాంరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి మాజీ అధ్యక్షులు కె.శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు జె.రాజు,బి.మహేందర్‌లతోపాటుభక్తులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి పండుగను జరుపుకున్న ప్రజలు



సంక్రాంతి సందర్బంగా చార్మినార్ వద్ద పతంగులు ఎగురు వేస్తున్న దృశ్యం

చార్మినార్,జనవరి 16 ప్రభాతవార్త : పాతబస్తీ ప్రజలు సంక్రాంతి పండుగను ఎంతో ఆనందోత్సా హాల మధ్య జరుపు కున్నా రు. కొత్త బట్టలు ధరించి ప్రజలు పండుగ శుభాకాంక్షలుతెలియ జేసుకున్నారు. లాల్‌దర్వాజ,ఛత్రినాక,మీరాలం మండి,దూద్ బౌలి, పురానాపూల్, గుల్జారాహౌస్,గౌలిపుర ప్రాంతాల ప్రజలు సంక్రాంతి వేడుకలలో పాల్గొన్నారు. పిండి వంటకాలను తయారు చేసుకుని బంధు, మిత్రులతో కలిసి ఎంతో ఆనందంగా ఆరగించారు. సంక్రాంతి పండుగ సందర్బంగా గుల్జారాహౌస్ ప్రాంతాలలోని దుకా ణాలలో పెద్ద ఎత్తున పతంగుల అమ్మకాలు జరిగాయి.కాగా చార్మినార్ వద్ద సీనియర్ బిఆర్ఎస్ నాయకురాలు గుంటి మంజుల రాణి సంక్రాంతి సందర్బంగా యువతకు, చిన్న పిల్లలకు గాలి పటా లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పండగలు అనవాతీగా జరుపుకోవాలి



గాలిపటాలను ఎగురవేస్తున్న టిబిఎస్ఎస్ ఉపాధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

అప్జల్‌గంజ్, జనవరి 16 ప్రభాతవార్త: సంక్రాంతిపండుగను ప్రజలు ఆనందోత్స వాలమధ్య జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలంగాణ రాష్ట్ర భజరంగ్‌సేనా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు ఎన్.ఆర్ లక్ష్మన్‌రావుగుప్త అన్నారు.పండుగను పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని చిన్నారులతో కలిసి గాలిపటాలను ఎగురవేశారు. చిన్నారులకు గాలిపటాలను పంపిణి చేశారు.

## శాంతికుమారిని కలిసిన ఉద్యోగులు



సిఎస్ శాంతికుమారిని కలిసి బోకె అందచేస్తున్న టిఎన్‌జిఓ అధ్యక్షులు డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ

గన్‌ఫౌండ్రి,జనవరి 16ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన శాంతికుమారిని తెలంగాణ టిఎన్‌జిఓ సంఘం అధ్యక్షులు డాక్టర్ ముజీబ్ హుస్సేనీ ఆద్వర్యంలో టిఎన్‌జిఓ ప్రతినిధులు విక్రమ్‌కుమార్,ఖాలీద్,మహ్మద్‌వహిద్, కె.ఆర్.రాజ్‌కుమార్,కె.శ్రీనివాస్,చంద్రశేఖర్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఉద్యోగులకు సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలిపారు.

## సైదాబాద్‌లో సంక్రాంతి వేడుకలు

సైదాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: సైదాబాద్‌లో బిజెపి నాయకులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో భాగంగా మలక్‌పేట బిజెపి నాయకులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, ఓబిసి మోర్చా మీడియా ప్రతినిధి లింగాల హరిగౌడ్‌లు పంతంగులు ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యుకెలో ఘనంగా సంక్రాంతి వేడుకలు




సంక్రాంతి వేడుకల్లో భాగంగా డాన్స్ చేస్తున్న బాలికలు

సైదాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: యునైటెడ్ కింగ్‌డమ్‌లోని సోలిహాల్ టౌన్‌లో తెలుగు కుటుంబాలు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. సోలిహాల్ తెలుగు అసోసియేషన్ రైసెస్(స్టార్) ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. సంబరాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, 2014 నుంచి ప్రతి ఏడాది సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసీదేవి కల్లెపల్లి, రవివర్మ అల్లూరి, నీన అనంతుల, పవన్ కుమార్ మద్దికుంట, చైతన్య ఇందుకూరి, మదన్ పెమ్మెత్స, చందనా అడపా, వంశీ జొన్నా, ప్రతిభా సిస్టా, సురేష్ పాల్గొన్నారు.

## ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో సంక్రాంతి రంగవల్లులు

ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త : సంక్రాంతి సందర్భంగా ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ముందు రంగురంగుల ముగ్గులతో తీర్చిదిద్దారు. ఎసిపి నరేష్‌రెడ్డి, సిఐ గోవిందరెడ్డి, క్రైం సిఐ వెంకటేశ్వర్లు తదితరుల ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. మహిళా పోలీసులు స్టేషన్ ఆవరణ ముందు రంగురంగుల రంగవల్లులతో తీర్చిదిద్దారు. స్టేషన్ ఆవరణలో సంక్రాంతి ముగ్గులు వేసి సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా సిఐ గోవిందరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్స వాలతో చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తమ వంతు కృషి చేస్తున్నారని తెలిపారు.

## రేపటి నుంచి మూడు రోజుల పాటు గీతాజ్ఞాన యజ్ఞం

సైఫాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: లోకకళ్యాణార్థం ఈ నెల 18, 19, 20 తేదీలలో కర్మాన్‌ఘాట్‌లోని శ్రీలక్ష్మి కన్వెన్షన్‌లో '1896వ శ్రీసర్వ సౌభాగ్య దేవీత్రయ గీతాజ్ఞాన యజ్ఞం'ను నిర్వహిస్తున్నామని మురుకుంట్ల రాజేశ్వరశర్మ, ధర్మకర్త మొగుళ్ళపెల్లి ఉపేందర్, స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి, సురిశెట్టి శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈ యజ్ఞంకు సంబందించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. విశ్వమానవాళి సుఖశాంతుల కోసం, సౌభాగ్యం, ఆయూరారోగ్యం, ఐశ్వరముల కోసం ఈ యజ్ఞాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ యజ్ఞంలో ముఖ్యఅతిధులుగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎంపిలు పోతుగంటి రాములు, గడ్డం రంజిత్‌రెడ్డి, ఎంఎల్ఎలు జైపాల్‌యాదవ్, సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల సంస్థ ఛైర్మన్ సముద్రాల వేణుగోపాలాచారి తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ యజ్ఞంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎనిమిదివ నిజాం ముకర్రం జా మృతికి పాతబస్తీలో పలువురు సంతాపం




ముకర్రం జా బహదూర్ చిత్ర పటానికి మహ్మద్ క్యాప్ మార్ట్ ఎండి మహ్మద్ ఇలియాస్ బుఖారి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చార్మినార్, జనవరి 16 ప్రభాతవార్త : ఎనిమిదివ నిజాం మీర్ బర్కత్ అలీ ఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్ మృతి పట్ల పాతబస్తీకి చెందిన పలువురు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.టర్కీలోని ఇస్తాంబుల్‌లో ముకర్రం జా బహదూర్ 14వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో మరణించారు.మదీనా సర్కిల్‌లోని మహ్మద్ క్యాప్ మార్ట్‌లో సోమవారం ఎనిమిదివ నిజాం ముకర్రం జా బహదూర్ చిత్ర పటానికి మహ్మద్ క్యాప్ మార్ట్ ఎండి మహ్మద్ ఇలియాస్ బుఖారీతో పాటు పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా మహ్మద్ క్యాప్ మార్ట్ ఎండి మహ్మద్ ఇలియాస్ బుఖారీ ఎనిమిదివ నిజాం ముకర్రం జా చేపట్టిన సామాజిక కార్యక్రమాలు గురించి కొనియాడారు.ముకర్రం జా బహదూర్ మరణం తీరని లోటని పాతబస్తీకి చెందిన పలువురు తెలిపారు.కాగా బహదూర్‌పురకు చెందిన టిపీసీసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్ ఎనిమిదివ నిజాం మీర్ బర్కత్ అలీ వాలాషన్ ముకర్రం జా బహదూర్‌పుర మరణం పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.చార్మినార్ సమీపంలోని చారిత్రక చౌమహల్లా ప్యాలెస్‌ను ఈ నెల పందొమ్మిదివ తేదీ వరకు మూసి వేశారు.

## మహాకాళీ రామమందిరంలో గోదా రంగనాధుల కల్యాణం



హబ్సిగూడ శ్రీ మహాకాళీ,రామాలయంలో గోదారంగనాధుల స్వామి కల్యాణోత్సవం దృశ్యం

ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త : హబ్సిగూడలోని శ్రీ మహాకాళీ, శ్రీ రామమందిరంలో గోదా రంగనాధుల స్వామి కల్యాణోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ గాయం శ్రీధర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహక కార్యదర్శి ఎల్.భాగ్యలక్ష్మిల ఆధ్వర్యంలో ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ఉత్స వాల్లో శనివారం స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో పూల అలంకరణ చేశారు. వేదమంత్రోచ్చరణాలతో స్వామి వారి కల్యాణోత్స వాలు నిర్వహించారు. కల్యాణోత్స వం సందర్భంగా ఆలయానికి పలువురు భక్తులు తరలివచ్చారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ పండితులు గట్టు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణోత్స వ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్, రామంతాపూర్, చిలుకానగర్, హబ్సిగూడ తదితర ప్రాంతాల్లో పలువురు పార్టీల నేతలు, స్థానికులు పతంగులు ఎగురవేశారు. ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పతంగుల వేడుక నిర్వహించారు. తన చిన్ననాటి స్నేహితులతో కలిసి సంక్రాంతి పర్వదినం సందర్భంగా పతంగులతో వేడుకలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్స వాలతో చేసుకోవాలని సూచించారు. **చిలుకానగర్‌లో..** చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లో పతంగులు ఎగురవేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిపై పతంగులు ఎరగువేసి ఆనందోత్స వాలతో సంబరాలు చేసుకున్నారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ఏర్పాట్లపై కార్పొరేటర్ గీత సమీక్ష



కంటి వెలుగు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్‌లో కంటి వెలుగు ఏర్పాట్లపై సోమవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. వార్డు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కంటి వెలుగు నిర్వహించే ప్రాంతాల్లో తీసుకోవాల్సి న జాగ్రత్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. డివిజన్ పరిధిలోని చిలుకానగర్ మహిళా భవన్, బ్యాంక్ కాలనీ కమ్యూనిటిహాల్‌లో సెంటర్లు ఏర్పాటు చేశామని, కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరు విధిగా సెంటర్లకు హాజరుకావాలని సూచించారు. అర్హులైన వారికి కంటి అద్దాలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆపీసర్ సిగ్మతుల్లా, సూపర్‌వైజర్ ప్రకాష్, ప్రమీల, అప్తమాజిస్టులు గ్రేసి భాస్కర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 18 నుంచి 1896వ సర్వ సౌభాగ్య దేవిత్రయ గీతా జ్ఞాన యజ్ఞం



వివరాలు తెలియజేస్తున్న మురుకుంట్ల రాజేశ్వర శర్మ

సైదాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: లోక కళ్యాణార్థం 1896వ శ్రీ సర్వ సౌభాగ్య దేవిత్రయ గీతా జ్ఞాన యజ్ఞాన్ని ఈ నెల 18వ తేది బుధవారం నుండి 20వ తేదీ శుక్రవారం వరకు కర్మన్‌ఘాట్‌లోని శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు బ్రహ్మర్షి మురుకుంట్ల రాజేశ్వర శర్మ తెలిపారు. సురిశెట్టి శ్రీనివాస్ గుప్తాతో కలిసి సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మానవాళి యొక్క సుఖ శాంతి, సౌభాగ్యము, ఆయురారోగ్య ఐశ్వర్యములను, లోకోద్దరణను కాంక్షించి ఈ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యజ్ఞ యాగాది క్రతువులు, జప, తపములు, ప్రవచనాలు, భజనలు మనలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాలలో పాల్గొని జగన్మాతను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాడకట్టు నరేందర్, మంచన అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా గోదా అమ్మవారి కరినోము ఉత్సవాలు

చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త: భక్తులు తిలకిస్తుండగా, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య గోదాఅమ్మవారి కరినోము మహోత్స వం చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నేత్రపర్వంగా సాగింది. ఆలయం వ్యవస్థాయ వంశీయుడు స్వర్గీయ జి.రాజేంద్రనాథ్ గౌడ్ కుమారుడు బి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్దసంఖ్యలో భక్తులు రావడం కనిపించింది. ఈ మహోత్స వాన్ని అర్చక స్వాములు శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కాగా ఆదివారం మకర సంక్రమణ పర్వదినోత్స వం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం కార్యక్రమం సందర్భంగా పెద్దసంఖ్యలో ఆలయాన్ని దర్శించుకున్నారు. 16న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్స వాలుంటాయని అన్నారు.

**వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో..** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సంక్రాంతి సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ సభ్యులు డాక్టర్ టి.రామకృష్ణ, మురికి గణేష్, పద్మ బాసాని, రమణ, అర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, కందాళ వెంకటాద్రి, జి.పురుషోత్తమచారి, కాందూరి కృష్ణమూర్తి, ఎస్‌బివిఎస్.ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. భక్తులకు కల్యాణ కార్యక్రమం తీర్థప్రసాదాలను అందించారు.

## మహిళలకు బహుమతులు పంపిణీ



ముగ్గులను తిలకిస్తున్న తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్

కంటోన్మెంట్, జనవరి 16 ప్రభాతవార్త : కంటోన్మెంట్ నాలుగవ వార్డులో సంక్రాంతి సందర్భంగా జరిగిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొ రేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగారామ్, పద్మా, రావుల సతీష్, బాబయ్య యాదవ్, భాస్కర్‌లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, జనవరి 16 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి 33కేవీ సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధి రెయిన్‌బోకాలనీ, ఐడీపీఎల్ కాలనీ, వీఎన్ఆర్ కళాశాల, జీపీఆర్ లేఅవుట్, ప్రణీత్ ప్రణవ్, ప్రణీత్ జనీత్, కేఆర్‌సీఆర్‌కాలనీ, క్రాంతినగర్, ఆర్‌టీసి కాలనీ, ఇందిరానగర్ శ్రీహోమ్స్ కాలనీ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

## నిధులు కేటాయించాలని మంత్రికి వినతి



మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ పన్నాల

నాచారం, జనవరి 16 ప్రభాతవార్త: ఓల్డ్ మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని మంత్రి సబిత ఇంద్రారెడ్డికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితో కలిసి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. దీంతో స్పందించిన మంత్రి వెంటనే సంభందిత అధికారులకు ఫోన్ ద్వార ఆదేశించడం జరిగిందని పన్నాల దేవేందర్‌రెడ్డి పేర్కొ న్నారు. ఓల్డ్ మల్లాపూర్‌లో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాలను కూల్చివేయడం జరిగిందని అదే స్థానంలో నూతన భవననిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్లు పన్నాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాండా వాసుదేవ్ గౌడ్, పిఆర్ ప్రవీణ్, నర్సింగ్‌రావు, శ్రవణ్, శ్రీను తధితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు లంచ్ బాక్సుల అందజేత



చిన్నారులకు లంచ్ బాక్సులు అందజేస్తున్న వరల్డ్ విజన్ నిర్వాహకులు

అడ్డగుట్ట, జనవరి 16 ప్రభాతవార్త: మోండామార్కెట్ డివిజన్ ఈస్ట్‌మారేడ్‌పల్లి అంబేద్కర్‌నగర్‌లో వరల్డ్ విజన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 30మంది చిన్నారులకు లంచ్ బాక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ కోఆర్డినేటర్ జ్యోతీ, బాలమణి, అంగన్‌వాడీ సెంటర్ టీచర్ రేణుక, బీఆర్ఎస్ నేతలు ఎస్. రాము, నారాయణ, రౌతు రాజయ్యలు పాల్గొన్నారు.

## మాంజాతో యువకుడికి గాయం

మలక్‌పేట, జనవరి 16 ప్రభాతవార్త:ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ యువకుడికి మాంజా తగలడంతో అతనికి అతని ముఖానికి గాయాలు అయిన సంఘటన చాదర్ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాబానగర్‌కు చెందిన రఫియాసయ్యద్ అనే యువకుడు ఆదివారం తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మలక్పేట వద్ద మాంజా దారం తగిలి ముఖానికి గాయం అయింది దీంతో బాధితుడిని చికిత్స నిమిత్తం మలక్పేట యశోద ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ సంఘటన గురించి తమకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని చాదర్ఘాట్ పోలీసులు తెలిపారు.

## మహిళలు అద్భుతమైన ముగ్గులు వేస్తున్నారు. ఎమ్మెల్యే

కంటోన్మెంట్, జనవరి 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ మూడవ వార్డు కార్ఖానాలో సంక్రాంతి సందర్భంగా జరిగిన ముగ్గుల పోటీలో మహిళలు పోటాపోటీగా పాల్గొని అత్భుతమైన ముగ్గులు వేశారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి. సాయన్న మహిళలను అభినందించారు. అనంతరం పోటీలో విజయం సాధించిన మహిళలకు ప్రత్యేంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యాక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, నేతలు టీఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన కార్పోరేటర్



కంటి వెలుగు శిబిరంలో సూచనలు చేస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్న 'కంటి వెలుగు' కార్యక్రమంలో భాగంగా నారాయణగూడలోని కేశవ మెమోరి యల్ ప బ్లిక్ క్లినిక్‌లో చేసిన ఏర్పాట్లును సోమవారం హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మెడికల్ సిబ్బందికి తగు సూచనలను అందించిడం జరిగింది. ఈ కంటి వెలుగు శిభిరంలో ప్రజలు పాల్గొనాలని ప్రభుత్వం అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి, డాక్టర్ ప్రియాంక, మెడికల్ ఉద్యోగులు లలిత, జ్యోతి, సువర్ణ, ప్రకాష్, కవిత, తిరుపతి, బిజెపి రాష్ట్ర నాయ కులు జి.రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక: భాగ్యలక్ష్మి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్

మలక్‌పేట, జనవరి 16 ప్రభాతవార్త: పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎస్బిఐ పార్క్ వద్ద ముగ్గులపోటీలు నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి లావణ్య కు రూ.5వేలు, రెండవ బహుమతి రిషితకు రూ.3వేలు, మూడో బహుమతి సాధించిన వందనకు రూ.2వేల బహుమతిని కార్పొరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబాభాయ్, మనోహర, గిరిజా, లావణ్య, దేవేందర్, సురేందర్, కొప్పుల దినేష్, కృష్ణారావు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బిఎస్‌పి బహుమతులు



బహుమతులు అందజేస్తున్న గుడ్ల శ్రీనివాస్

సరూర్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త: ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం బహుమతులను ప్రదానం చేశారు. బడంగ్‌పేట్‌లో మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి మహిళా కన్వీనర్ ఇందుమతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ విజేత మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అందుగుల సత్యనారాయణ, మహేశ్వచారి, భాగ్యరాజ్, దాసరి కిరణ్, రాజశేఖర్, అరుణ్, సురేష్, గుడ్ల జ్ఞానేశ్వర్, వెంకటేశ్, రాజ్‌కుమార్, అనిత, లలిత, సరిత, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ఆండాళ్ నిలయంలో ఘనంగా గోదా కళ్యాణం

మలక్‌పేట, జనవరి 16 ప్రభాతవార్త: ధనుర్మాసం సందర్భంగా మూసారాంబాగ్ ఆండాల్ నిలయంలో శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిరుప్పావై ఫలశృతి, ఆచార్య సంభవన, సన్మానం, ధనుర్మాస వ్రత సమాప్తి తదితర కార్యక్రమాలను నిర్వహించినట్లు నిర్వాహకురాలు లక్ష్మీదేవి తెలిపారు. ఆధ్యాత్మిక భావనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పోటీపడాలే తప్ప రాజకీయాలు చేయడం తగదు

**నగర బిజెవైఎం పూర్వ అధ్యక్షుడు వినయ్‌కుమార్**

చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తన పదవికి రాజీనామాచేయాలని బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్, మాజీ అధ్యక్షుడు జి.శ్రీకాంత్, సీనియర్ నేతలు విఎస్టీ.రాజు, పార్టీ ఓబీసీ విభాగం రాష్ట్ర కార్యవర్గస భ్యులు నవీన్‌కుమార్, మైనారిటీమోర్చ(వక్ఫ్‌బోర్డు) కార్యదర్శి ఎండి.మహమూద్‌తో కలిసి వినయ్‌కుమార్ మాట్లాడారు. ఎమ్మెల్యే రాజీనామాతో ఖాళీ ఏర్పడితే నియోజకవర్గంలో మళ్లీ గెలవాలనే తాపత్రయంతో అయిదారువందల కోట్లతో నియోజకవర్గానికి ప్రభుత్వం నిధులు కేటాయించే అవకాశం ఉంటుందని, ఆ రకంగా అయినా గాంధీనగర్ డివిజన్‌కు వంద కోట్లు వస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ఎమ్మెల్యే ఎలాగూ ఏ అభివృద్ధి పని కూడా చేయడలం లేదని, కాబట్టి అందుకే రాజీనామాను కోరుతున్నామని, మాధవరావు వీధిలో డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్న పావనీ వినయ్‌కుమార్ కష్టపడి డ్రైనేజీ పైప్‌లైన్ మంజూరు చేయిస్తే తమకు సమాచారం ఇవ్వకుండా శంకుస్థాపన చేశారని విమర్శించారు.

## సంక్రాంతి ప్రజలకు మంచి జరగాలి : విఎస్ఆర్

చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ ప్రజల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధినేత, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ డివిజన్ పూర్వ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నేత సిరిగిరి కిరణ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డిని కలిసి అభినందించారు.

# విఎస్టీ కార్మికులకు చారిత్రాత్మకమైన అగ్రిమెంట్‌ను తెస్తా

**విఎస్టీ వర్కర్స్‌యూనియన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి**



సమావేశంలో పాల్గొన్న విఎస్టీ వర్కర్స్‌యూనియన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి, ఐ.ప్రభాకర్, నరేందర్‌గౌడ్, రవిందర్ తదితరులు

చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త: విఎస్టీ కార్మికులకు చారిత్రాత్మకమైన అగ్రిమెంట్‌ను తెస్తానని విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని విఎస్టీ యూనియన్ కార్యాలయంలో యూనియన్ సర్వసభ్య సమావేశం వి.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతనజరిగింది. ఈ సందర్భంగా కిక్కిరిసిన కార్మికుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ ముఖ్య ఉపాధ్యాక్షుడిగా హారీ సిల్వెస్టర్, ప్రధాన కార్యదర్శిగా ఐ.ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా ఎం.రవీందర్‌రెడ్డి, ఎం.రాములు, కోశాధికారిగా డి.నరేందర్‌గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శిగా ఎం.రవీందర్, సహాయ కార్యదర్శిగా పి.వెంకటరామిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా మహ్మద్ ఆతీక్ అహ్మద్, సహాయ కార్యనిర్వాహక కార్యదర్శిగా జయశంకర్‌రావు, ప్రచార కార్యదర్శిగా డి.మల్లేశం, సహాయ ప్రచార కార్యదర్శిగా సి.సత్యనారాయణ తదితరులు ఎన్నికైనవారిలో ఉన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటిస్తానని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మాజీ హోంమంత్రి, విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా పలు దశాబ్దాలుగా కార్మికులకు సేవలందించిన నాయిని నర్సింహారెడ్డి చూపినబాటలో నడుస్తూ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. విఎస్టీ ఎన్నికలో ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దానాన్ని తూచా తప్పకుండా అమలు చేసి తీరుతానని ప్రకటించారు. కార్మికులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంలో కృషి చేసి వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. కార్మికులకు అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నాం కనుకనే ఈ దఫా కూడా భారీ మెజారిటీతో తనను గెలిపించారని, అందుకు కార్మికులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

## బస్తీలో పిల్లలకు గాలిపటాల పంపిణి



చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని అన్నానగర్ బస్తీలో పిల్లలకు మకర సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ ప్రారంభించారు. గాలిపటాలను ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నేతలు సురేశ్, రెహ్మత్‌ఆలీ, డేవిడ్, ప్రశాంత్, సతీష్, సంధ్యారాణి, పూర్ణ, బస్తీవాసులు, లక్ష్మీ, యాదగిరి, నర్సింహ పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఎల్.బి.నగర్, జనవరి 16 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ అంటే ప్రకృతి పండుగ రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ స్టేట్ మహిళా విభాగం ఆధ్వర్యంలో రంగోలి, తంబోలా పోటీలను చైతన్యపురిలో నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విజేతలకు శ్రీనివాస్‌గుప్తా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి రాజమౌళిగుప్త, పబ్బ చంద్రశేఖర్, మహిళా విభాగం ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, కోశాధికారి కొడిప్యాక నారాయణ, చందా భాగ్యలక్ష్మి, లెంకలపల్లి మంజులరాజు, గుడిపాటి బువనేశ్వరి, కలకొండ మణిమాల పాల్గొన్నారు.

## పురానాపూల్ డివిజన్‌లో కంటివెలుగు



కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

పురానాపూల్, జనవరి16 ప్రభాతవార్త: : ఈనెల 18వ తేదిన కంటి వెలుగు వైద్య శిభిరంలో పురానాపూల్ డివిజన్‌లో ప్రారభించనున్నట్లు డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు.సోమవారం ఆయన వైద్యశాఖ, జిహెచ్ఎంసి,ఆశ వర్కర్లతో కలిసి వైద్య శిభిరం నిర్వహించే కేంద్రాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యతో భాదపడే వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కంటికి సంబంధించిన వైద్య పరీక్షలను ఉచితంగా చేపట్టడం జరుగు తుందన్నారు. మజ్లీస్‌నాయకులు,జిహెచ్ఎంసి,ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## ముంగిళ్ల ముందు రంగురంగుల ముగ్గులు



గాలిపటాలను ఎగుర వేసిన కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

బేగంబజార్,జనవరి 16ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాలలో తమ ముంగిళ్లను రంగురంగుల ముగ్గులను వేశారు. గోషామహల్ నియోజకవర్గంలోని బేగంబజార్, గౌలిగూడ, పురానాపూల్, ఉస్మాన్‌గంజ్ తదితర ప్రాంతాలలో గాలిపటాలను ఎగుర వేశారు.తమ నివాసాల ముందు మహిళలు, చిన్నారులు రంగుల రంగుల ముగ్గులను వేయడం కనిపించింది. అంతేకాకుండా కాక్రిట్ జంగిల్‌లో తెల్లవారుజామునే బసవన్నలను తీసుకుని సన్నాయిలు వాయించుకుంటూ రావడం కనిపించింది.వారికి తమ తోచ్చిన విధంగా మహిళలు బియ్యం,పాత చీరెలను అందించారు. సంక్రాంతి అంటేనే పతం గుల పండుగల సంబరాలల్లో జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ పాల్గొన్ని గాలిపటాలను ఎగురవేశారు.

## కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: చల్లా నర్సింహారెడ్డి



ప్రసంగిస్తున్న చల్లా నర్సింహారెడ్డి: చిత్రంలో పారిజాత, దేప భాస్కర్‌రెడ్డి తదితరులు

సరూర్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త: హాత్ సే హాత్ జోడో దేశ్ కో మజ్‌బూత్ కరో (చేయి చేయి కలుపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం) నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ స్ఫూర్తిని చాటాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఈ నెల 26న ఎఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రారంభం కానున్న హాత్ సే హాత్ జోడో దేశ్ కో మజ్‌బూత్ కరో కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విజయవంతం చేయడానికి సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, జడ్పీ మాజీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, పార్టీ మహిళాధ్యక్షురాలు అమృతానాయుడు, కీసర యాదిరెడ్డి, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, బారి, రవి, పుట్టగళ్ల జగన్, అహ్మద్ బామ్, అబ్దుల్, అఫ్జల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రజకులకు కేటాయించిన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూస్తాం



పత్రాలను పరిశీలిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి

హయత్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త: రజకులకు కేటాయించిన భూమిని జీవోనెం.59 ద్వారా కొందరు వ్యక్తులు క్రమబద్ధీకరించుకుని విక్రయించేందుకు యత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎల్.బి.నగర్ ఇంఛార్జీ మల్‌రెడ్డి రాంరెడ్డి మండిపడ్డారు. హయత్‌నగర్‌లో సర్వేనెంబరు 207లో దోభీఘాట్ వద్ద రజకసంఘానికి కేటాయించిన భూమిని చదునుచేసి ఆక్రమించాలని చూడడం, చాకలిఐలమ్మ చిత్రపటాన్ని దగ్ధం చేయడాన్ని నిరసిస్తూ రజక సంఘం ప్రతినిధులు నిర్వహిస్తున్న ధర్నాకు ఆయన సోమవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రజకులకు కేటాయించిన ఎకరా భూమిలో 40 ఏళ్లుగా రజకసంఘం ప్రతినిధులు దోభీఘాట్ నిర్మించుకుని కులవృత్తులు చేసుకుంటున్నారని తెలిపారు. భూముల ధరలు పెరగడంతో సదరు భూమిని కొందరు వ్యక్తులు జీవో నెం.59 ప్రకారం రెగ్యులరైజ్ చేసుకుని విక్రయించేందుకు పన్నాగం పన్నారని వివరించారు.కార్యక్రమంలో పార్టీ హయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీపాల్‌రెడ్డి, శ్యామ్‌చరణ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మతాంగి యాదగిరి, సరన్న, కిరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు



అఫ్జల్‌గంజ్, జనవరి 16 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీ ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకునా న్రు.ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద రంగు,రంగుల ముగ్గులను వేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఒ విద్యాశాఖఅధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,స్థానిక బస్తీ వాసులు అనిల్‌కుమార్, కొండరవీందర్, ఎస్.వెంకటేష్, మహేష్‌గౌడ్, ఆనంద్‌మురళీ,యాదగిరి,నవీన్‌బాబు,వేణు,రాజేష్,టి.యాదగిరి,రాజు, అశోక్,నర్సింగ్,నవీన్,రవి,అన్వర్,జబ్బార్,బబ్లు పాల్గొన్నారు. అనంతరం గాలిపటాలను ఎగురవేశారు.



నారాయణగూడలో మెల్‌కోట్ పార్కు వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
గాజులరామారం సర్కిల్-26

నిట్ నెం.29/DB/EE/GJRM/CIRCLE-26/GHMC/2022-23, తేది: 16.01.2023

పని పేరు: CC & BT రోడ్ల వేయుట, అంచనా మొత్తం రూ.లక్షల్లో: రూ.217.30 లక్షలు, ప్రారంభ తేది & సమయము: 17.01.2023 మ.3.00 గం., బిడ్ స్వీకరణకు చివరి తేది & సమయము: 25.01.2023 మ.3.30 గం., EE పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గాజులరామారం సర్కిల్-26, GHMC, 7995077953 (HD). తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గాజులరామారం సర్కిల్, GHMC

DIPR.No.11431-PP/CL/Advt/1/2022-23, తేది: 16.01.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

నిట్ నెం.42/EE-Div-29/SBZ/GHMC/2022-23, తేది: 16.01.2023. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై ప్రచురించబడినది. 1) 2023 సంవత్సరానికి సికింద్రాబాద్, GHMC డివిజన్-29లో కంటి వెలుగు కార్యక్రమం కొరకు కనీస సౌకర్యాల ఏర్పాటు-5 నం.లు. వివరాలను https://www.tender.telangana.gov.in లాగింగ్ అయి చూడవచ్చును. తేదీల వివరాలు క్రింద విధంగా; నిట్ సం: పైన పేర్కొనబడినది, పని పేరు: పైన పేర్కొనబడినది, అంచనా మొత్తం/ECV లక్షలలో: 11.02, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ, చివరి తేదీ, సమయం: 17.01.2023 మ.1.00 గం. నుండి 18.01.2023 మ.1.00 గం.వరకు, అధికారి పేరు, చిరునామా, సెల్ సం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, Div-29, GHMC, సికింద్రాబాద్, సెల్ నం.9963550657. అధికారి చిరునామా పైన పేర్కొన్నది. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, Div-29 సికింద్రాబాద్, GHMC

DIPR.No.11463-PP/CL/Advt/1/2022-23, తేది: 16.01.2023

CLASSIFIEDS

LOST

★ I, Smt. Tipparaju Satyavani W/o Late. T. Bhanu Prakash, R/o Plot No. 15, Gokul Enclave, Hasthinapuram, Hyd has lost Original Link Sale deed 5356/2020 of 8-6-998/HSR/1114, HSR SRI RAMCHANDRA MANOR, KARMANGHAT VILLAGE, RR.DIST. If anyone finds the document please contact: 9440059334.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF HON'BLE XXVI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
G.W.O.P No. 48 of 2022
Between:
1. Mulkala lava Kumar S/o Late Mulkala Laxmaiah Age 51 years, Occ: Business H.No: 20-17/B, Kodanda Ram Nagar, Sharada Talkies, Dilsukh Nagar, Saroornagar, Ranga Reddy Dist., Telangana
2. Tarkanpet Shivanath Chary S/o Late T. Shashi Mohan Chary Age 13 years (MINOR), Occ: Student H.No: 20-17/B, Kodanda Ram Nagar, Sharada Talkies, Dilsukh Nagar, Saroornagar, Ranga Reddy Dist., Telangana ...Petitioners
AND
To:
All the Concerns
Whereas the Petitioners has filed a petition U/S 7 and 10 R/W section 29(4) of Guardian and Wards Act vide G.W.O.P No. 48 of 2022 on the file of the Hon'ble XXVI Additional Chief Judge, City Civil Courts, At Hyderabad. The Hon'ble Court ordered substituted service for the attendance and appearance of Respondents while posting the matter on 30.01.2023.
Hence take notice that the above case G.W.O.P No. 48 of 2022 on the file of the Hon'ble XXVI Additional Chief Judge, City Civil Courts, At Hyderabad is posted on 30.01.2023 for your appearance either in person or through authorized representative. In the event of failure to cause your appearance, the Hon'ble Court will pass appropriate orders as per law.
(BY ORDER OF THE HON'BLE COURT)
PAVAN KUMAR G
Advocate
H.No-SRT-169, Jawaharnagar, Ashoknagar, Gandhinagar, Hyderabad, Telangana State-20
Contact: +91 9182512130.
COUNSEL FOR THE PETITIONER

IN THE COURT OF V JUNIOR CIVIL JUDGE:: RANGA REDDY DISRICT AT:: NTR NAGAR
O.S.NO 63 OF 2020
Between:
BANK OF INDIA
Mansoorabad Branch, R. R. District., Hyderabad. ...Plaintiff-Bank
AND
1.M/s. Ponagandla Prashanth Reddy S/o. Ponagandla Venkat Reddy Aged: about 33 years, Occ: Business, H.No.3-198, Plot No.38, Road No.7, Beside Shivalayam, Shivapuri Colony, Saroornagar, R.R.Dist
2.Mr. Kuthuru Amrutha Reddy S/o. Kuthuru Venkatram Reddy Aged 56 years, Occ: TSRTC Driver H.No.22-64/B, Road No.2 Saraswathi Nagar, Dilsukhnagar Hyderabad.
Second Address:
H.No. 4-93, Akkenepally Narketpally Mandal, Nalgonda Dist: ...Defendants
Please take notice that the Plaintiff Bank above named filed the above suit against you for recovery of money of Rs.43,225.00 together with interest and costs. The said suit stands posted to 02-03-2023 for your appearance either in person or through your advocate at 10.30 AM. If you failed to appear before the said court on the date and time mentioned above the matter will be heard and decided exparte
By Order of the Court
Sd/- M. Saidaiah
M. Devender Reddy
Advocates
Plot No.204, 2nd Floor, Sri Nilaya Residency, Green Park Colony, Karmanghat, Hyderabad
Counsels for Plaintiff

IN THE COURT OF THE HONORABLE XVIIADDITIONAL SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No.1/2023
Between:
1) Talla Shoba Rani, W/o: Nomula Venkatesham,
2) Polkam Anitha, W/o: Polkam Narender,
3) Tallah Santosh Kumar, S/o: late Talla Datterya,
4) Talla Manjula, W/o: late Talla Balakrishna Rao,
5) Talla Dheeraj Kumar, S/o: Late Talla Balakrishna Rao ....Plaintiffs
And
1) B. Gangadhar, S/o: late Buma Goud,
2) All Concern ...Defendants
NOTICE
General public are here by informed that the above named plaintiffs have filed the above suit to declare themselves as legal heirs of late TallaDattatreyaand the case is posted on 16-02-2023, if any one has any objection He/Shemay appear before the Court on the said date of hearing at 10.30 A.M. with relevant documents,otherwise the matter would be decided based on material available on record.
// BY ORDER OF THE COURT//
MR. M. ARVIND Advocate.
3-4-775 TuljaBhavan, Kachiguda, Hyderabad-27
Cell : 7981530160

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE : RANGA REDDY DISTRICT AT L.B.NAGAR.
A.S.No.152 OF 2015
BETWEEN:
Century Publication and another ...Appellants
AND
S. Yadir Reddy and others ...Respondent
To,
Sunkavalli Bulli Dorababu S/o Gyaneswara Rao, Flat No. 706, Brindavan Apartments, Lakdi-kapool, Hyderabad.
Respondent No.15
Please take notice that my client has filed the above Judgement and Decree dated 27-02-2015 passed by the Principal Senior Civil Judge, Ranga Reddy District at L.B.Nagar, in O.S.No.217 of 1996 and of other reliefs and the above Appeal is now posted to 14.02.2023 for your appearance either in person or through your advocate on 14.02.2023 before the above said Court.
PERI VENKATA RAMANA
RASHEEDA THABASSUM
Advocates
Flat No.102, Narvens Vaishno Sudham, Gulmohar Avenue, Somajiguda, Hyderabad-500082.
Mob: 9391038847.

## వాలీబాల్ విజేతలకు బహుమతి ప్రదానం




విజేత జట్టుకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

**కొత్తూర్, జనవరి 16, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు రాత్రితో ముగిసాయి. టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి ట్రోఫీని అందజేశారు. ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొనగా అందులో ఆరెంజ్ ఆర్మీ టీం విజేతగా నిలువగా ప్రథమ బహుమతి ట్రోఫీతో పాటు రూ.12వేలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి జట్లకు అందజేశారు. రన్నగా నిలిచిన గ్రీన్ టీం ద్వితీయ బహుమతి ట్రోఫితో పాటు రూ.6వేలు రాంచెందర్ నాయక్ అందజేశారు. అనంతరం శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.... క్రీడల వల్ల కొత్త పరియాల ఏర్పాటుతో పాటు సామాజిక సంబంధాలను విస్తరించుకోవడానికి ఎంతో దోహదపడుతాయన్నారు. అదేవిధంగా క్రీడల్లో గెలుపొటములు సహజమని, క్రీడాకారులు ఆటను ఆస్వాదించాలని తెలిపారు. ఇటువంటి క్రీడా పోటీల నిర్వహణ వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని నిర్వహన వల్ల గ్రామీణస్థాయిలో ఉన్న మట్టిలోని మాణిక్యాల వంటి క్రీడాకారులను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. యువత క్రీడలు ఆడడం వల్ల శరీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసంతో ఉండడానికి ఎంతో దోహదపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ పాషా, రవీందర్‌రెడ్డి, వడ్డే వెంకటయ్య, జాఫర్, తిరుపతిరెడ్డి, ఖాజా, నరేందర్‌రెడ్డి, యాదయ్య, రామచంద్రారెడ్డి, వివిధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

### మర్పల్లి మండల ఎంపిటీసీల సంఘం అధ్యక్షుడిగా రవీందర్

**మర్పల్లి జనవరి 16 ప్రభాతవార్త :**
మర్పల్లి మండల ఎంపిటీసీల సంఘం నూతన అద్యక్షులునిగా పంచలింగాల్ ఎంపిటీసి రవీందర్ ఎనికైనారు. రవీందర్ మాట్లాడుతూ 14మంది ఎంపిటీసిలుండగా 8మంది ఎంపిటసీలు తనకు మద్దతు పలికి ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే అందరి సహకారంతో అబివృద్ది చేస్తామన్నారు.

## క్షేత్రగిరి గుట్టపై భక్తులకు అన్నదానం



భోజనాన్ని వడ్డిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ , జనవరి 16. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ గుట్టపై క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతరలో భక్తులకు మేడ్చల్ మాజీ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ తనయుడు, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ మణికంఠ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి మల్లారెడ్డి ప్రారంభించి పలువురికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఎంపిటిసి ప్రవీణ్ పటేల్



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ప్రవీన్ పటేల్

**పెద్దేముల్, జనవరి 16, ప్రభాతవార్త:**
సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఇందూరు యంపిటిసి ప్రవీణ్ పటేల్ అన్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆదేశాల మేరకు పెద్దేముల్ మండలం ఇందూరు గ్రామానికి చెందిన కమ్మరి నారాయణకు రూ.1 లక్షా రూపాయిల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ప్రవీన్‌పటేల్ అందజేసారు. ఈ సందర్బంగా యంపిటిసి ప్రవీన్ పటేల్ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు అండగా నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమవుతున్నాయని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బిఆర్ఎస్ ఎంతో కృషిచేస్తోందని అన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసిఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తట్టెపల్లి సొసైటి డైరెక్టర్ ఎస్.మొగులప్ప, మాజీ యంపిటిసి కుర్వ బాల్‌రాజ్, సీనియర్ నాయకులు బందెప్ప, వడ్డె రాజు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొట్టడంతో గొర్రెలు మృతి

**దోమజనవరి 16 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బాస్పల్లి గ్రామానికి చెందిన కురువ రవి తన గొర్రెలనుపొలాల్లో మెపుకొని ఇంటికి తిరిగి వస్తున్నాడు. సాయంత్రం వేళలలో బాస్పల్లి, మహబుబ్‌నగర్ మెన్‌రోడ్డుపై కుల్కచర్ల మండలం ఘనాపూర్ గ్రామానికి చెందిన యువకుడు తన ద్విచక్రవాహనంతో అతివేగంతో రోడ్డుపై వస్తున్న గొర్రెలను ఢికొట్టారు. దింతో 8 గొర్రెలు అక్కడిక్కడే మృతి చెందినట్లు బాధితుడు గొర్రెల యజమాని రవి తెలిపాడు. నష్టపరిహారం అందించాలని బాధితుడు కోరుతున్నాడు.



మృతి చెందిన గొర్రెలు

# ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందుకే హాత్ సే హాత్ జోడోయాత్ర

**-టిపిసిసి కార్యవర్గ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్**



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, జనవరి16, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్ళేందుకే హాత్ సే హాత్ జోడోయాత్రను కాంగ్రెస్‌పార్టీ ప్రారంభిస్తుందని టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జనవరి 26న యాత్ర ప్రారంభమవుతుందని, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు యాత్రలో పాల్గొని గడప గడపకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలను ప్రజలకు వివరిస్తుందని ఆయన వివరించారు. రాహుల్‌గాంధి చేపట్టిన భారత్ జోడోయాత్రకు సంబంధించిన అంశాలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రెండు నెలలపాటు దేశ వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడోయాత్రలో కొనసాగుతుందని, దేశవ్యాప్తంగా ఉన్న 2.5లక్షల గ్రామపంచాయతీలు, 6లక్షల గ్రామాలు, 10లక్షల పైగా పోలింగ్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్‌పార్టీ యాత్ర చేపడుతున్నట్లు ఆయన వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిక్యనాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఆమనగల్లు పట్టణంలో హాత్ సే హాత్ జోడోయాత్ర కార్యక్రమంపై కాంగ్రెస్‌పార్టీ శ్రేణులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమనగల్లు మండల అధ్యక్షుడు రాములు, కడ్తాల మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బిచ్యనాయక్‌లు అధ్యక్షతన పార్టీ సమావేశం ఏర్పాటు చేయగా పార్టీ సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల పార్టీ శ్రేణులు హాజరైనారు. ఈమేరకు పట్టణంలో ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్‌పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయిళ్ళ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయన్నారు. అడ్డగోలుగా పెరుగుతున్న చమురు ధరలతో నిత్యవసర వస్తువులు సామాన్యుడికి భారంగా మారాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు తొత్తులుగా మారిందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు ధారదత్తం చేస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పాలన గాడి తప్పిందని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజాక్షేత్రంలోకి రాకుండా ప్రజా సమస్యలను ఎలా తీరుస్తాడని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడుతారని విమర్శించారు. రాహుల్ గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్రకు దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో యాత్ర విజయవంతం కావడం హర్షించదగినదన్నారు. ఈమేరకు జనవరి 26నుండి హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టి ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో ప్రతి గడకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను కరపత్రాల ద్వారా చేరవేస్తామన్నారు. యాత్రలో ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని ఆయిళ్ళ పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్‌పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయిళ్ళ సూచించారు. అనంతరం ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆమనగల్లు టౌన్ ప్రెసిడెంట్ వస్పుల మానయ్య, ఎంఏ ఖలీల్, వస్పుల శ్రీశైలం, ఎంఏ హలీమ్, కొండల్‌రెడ్డి, రాఘవేందర్, కొప్పు రాఘవేందర్, వస్పుల శ్రీకాంత్, హీరాసింగ్, జవహర్‌లాల్, ఖాదర్, నంద్యా నాయక్, చేగూరి వెంకటేశ్, రామచందర్, ఫరీద్, యాదయ్య, మహేశ్, ఇమ్రాన్, తోట శ్రీను, గాజుల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

**ఘనంగా జైపాల్‌రెడ్డి జయంతి.....**
కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలను ఆమనగల్లు మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ చౌరస్తాలో జైపాల్‌రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

**-బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం తప్పదు**
**- జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్**



జెండా ఆవిష్కరలో పాల్గొన్న బిజేపి నాయకులు

**పెద్దేముల్, జనవరి 16, ప్రభాతవార్త :**
బిజేపితోనే దేశాభివృద్ది సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు. రమేష్ కుమార్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామంలో బిజేపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యు.రమేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు చైతన్యవంతులుగా మారి బిజేపికి ఓటు ద్వారా మద్దతు పలకాలని అన్నారు. రాబోయే రోజులలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ అని, ఆ సర్కార్‌తోనే అభివృద్ది సాధ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో యువకులు అందరు ఏకం కావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ సర్కార్ యువతను తప్పు దోవ పట్టిస్తోందని, యువత తలచుకుంటే ఏదైన సాధ్యమని అందుకు బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సుస్థార పాలన అందించడం బిజేపితోనే సాధ్యమని, రాబోయే ఎన్నికలలో తెలంగాణలో బిజేపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సందీప్, మండల ఇంచార్జ్ బంటారం భద్రేశ్వర్, జిల్లా సీనియర్ నాయకులు మనోహర్‌రావు, పూజారి పాండు, గాజుల శాంతు కుమార్, విక్రమ్‌రెడ్డి, ఎస్‌సి మోర్చా నాయకులు భూమె నర్సింహ, యువ మోర్చా అధ్యక్షులు రమేష్ సాగర్, ప్రవీన్, క్రిష్ణ, రాములు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



క్రీడాకారులకు బహుమతి అందజేస్తున్న శ్రీనివాస్

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 16,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్లలో గత పది రోజుల నుంచి నిర్వహిస్తున్న ప్రిమియర్ లీగ్ సిజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ పోటీల్ ప్రథమ స్థానంలో కోల్కత్త నైట్ రైడర్ నిలవగ ద్వితియ స్థానంలో కింగ్ ఎలెవన్ పంజాబ్ జట్టు నిలిచింది. ప్రథమ, ద్వితియ స్థానంలో నిలిచిన క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ కమ్మరి భూపాచారి, ఎంపిటీసీ రావుల మంగమ్మల చేతుల మీదుగ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ సలీమ్, లింగంగౌడ్, చెన్నయ్య, శ్రీను. రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

**టోర్నమెంట్‌కు బహుమతి ప్రధానం**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్లలో నిర్వహించిన ప్రిమియార్ లీగ్ సిజన్ 3టోర్నమెంట్‌కు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుమగళ్ల శ్రీను రూ.10వేలు బహుకంరించినట్లు తెలిపారు. గ్రామ యువకుల కోరిక మేరకు టోర్నమెంట్‌లో రెండవ బహుమతిగా తాను రూ. 10వేలు అందజేసినట్లు వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహాకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లింగం గౌడ్, శ్రీను. ఎర్ర నర్సింహులు తదితరులు ఉన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసిన ఆటో యూనియన్

**- ఆటోడ్రైవర్‌లు బిఎస్పి నీడలోకి రావాలి : గోపాల్ రాథోడ్**
**-బిఎస్పితోనే మన భవిష్యత్ తరాలు మారుతాయి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**మొయినాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :**
బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను రాష్ట్ర బహుజన ఆటో యూనియన్ నాయకులు, బహుజన ఆటోయూనియన్ రాష్ట్ర నాయకులు గోపాల్ రాథోడ్ మరియు వారి బృందం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా వారు బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను సన్మానించారు, రాష్ట్ర బహుజన ఆటో డ్రైవర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గోపాల్ రాథోడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న బహుజన ఆటోడ్రైవర్లు బిఎస్పి పార్టీ నీడలోకి రావాలని పిలుపునిచ్చారు, తెలంగాణలోని జిల్లా, మండల, గ్రామ స్దాయిలో బహుజన ఆటోయూనియన్ కమిటీలు వేయాలని బిఎస్పి పార్టీ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో మన బ్రతుకులు మారుతయి తప్ప మరే పార్టీలతో మన బ్రతుకులు మారవన్నారు, ఈ సందర్భంగా డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వారి సమస్యలను, బాగోగులను అడిగి తెలుసుకున్నారు, వారి కుటుంబాల గురించి, వారి పిల్లల చధువుల గూర్చి అడిగి తెలుసుకున్నారు, అనంతరం డా.ఆర్ఎస్ ప్రవిణ్ కుమార్ మాట్లాడుతూ బిఎస్పితోనే మన పేద వర్గాల బిడ్డల భవిష్యత్ మారుతుందని బహుజన రాజ్యాంలో అటో డ్రైవర్లు కంపెనీ ఓనర్లు అవుతారని అన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బహుజన ఎస్సి, ఎస్టీ, బీసీ, అగ్ర వర్ణాలోని పేద ఆటో డ్రైవర్లు బహుజన సమాజ్ పార్టీ నీడలోకి రావాలని అన్నారు, మన పేద వర్గాల కు అగ్ర కుల పార్టీలు న్యాయం చేయడం అసాధ్యమని, మన పిల్లల బంగారు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకోని బిఎస్పికి సపోర్ట్ చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆటో యూనియన్‌లు పాల్గోని వారి పైసలను, వారి సమయాన్ని ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం కోరకు వెచ్చించారని, కేసిఆర్ ఇంత వరకు ఆటో యూనియన్‌లకు ఎలాంటి ఆర్దిక సహయం చేయలేదని, కనీసం వారి బ్రతుకులు ఎంత దౌర్భాగ్య పరిస్దితిలో ఉన్నాయో కేసిఆర్ కు తెలియాదా, అన్ని ప్రశ్నించారు, తెలంగాణలో నిరుద్యోగం ఎక్కువై డిగ్రీలు, పీజీలు చదివి ఆటో డ్రైవర్లుగా బ్రతుకుతున్నారని బాదను వ్యక్తం చేశారు, రాబోయే రోజుల్లో బిఎస్పి అధికారంలోకి వస్తుందని, మన బ్రతుకులు మారబోతున్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో బహుజన ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గోపాల్ రాతోడ్, వారి రాష్ట్ర కమిటి సభ్యులు తధితరులు పాల్గోన్నారు.

## ఆటల పోటీలలో గెలుపు, ఓటములు సహజం

**-ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి**



పూడూరు మండలం అంగడి చిట్టంపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి రంగారెడ్డిజిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

**పూడూరు. జనవరి 16, ప్రభాతవార్త :**
ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజం, ఓడినవారు నిరాశకు గురికాకూడదు, నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఓపెన్‌టూ ఆల్ వాలీబాల్‌ను టోర్నమెంట్‌కు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిద్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు. ఆటల్లో చురుకుగా పాల్గొనే యువతకు శారీరక దారూఢ్యంతోపాటు మానసికోల్లాంగా ఉండే అవకాశం ఉందని వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. యువత చదువుతోపాటు ఆటలకు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. జిల్లాలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా గైడ్స్‌ను అందజేస్తున్నట్లు వివరించారు. తనహయంలో రైతుల సంక్షేమం కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘాల్లో 100కోట్లతో నూతనంగా గోదాంలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రైతులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను సకాలంలో అందజేసినట్లు, గోల్డ్‌లోన్ల రుణాలనుకూడా పెంచినట్లు వివరించారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో బిఎంఆర్ ట్రస్టు ద్వారా ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి జయమ్మదాస్, ఉప సర్పంచ్ లక్ష్మీ చెన్నయ్యగౌడ్, వికారాబాద్ ఎంపిడిఓ ఎం సత్యయ్య, పిఎసిఎస్ డైరెక్టర్లు శ్రీశైలం గౌడ్, చెన్నయ్యగౌడ్, నాయకులు కనకం మొగులయ్య, దాసు, భాస్కర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, రైనాచందు, నర్సింలు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మోత్సవాలు

**- హాజరైన పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి**

**షాద్‌నగర్, జనవరి 16, (ప్రభాతవార్త) :**
ఫరూఖ్‌నగర్ మండలం గిరాయిగుట్ట తాండలోని లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి నిర్వహించినపాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎండ్ల బండ్ల ఊరేగింపు స్వయంగా ఎడ్ల బండిని నడిని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయలంలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిని ఆలయ అర్చకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండగ సందర్భంగా ప్రతి గ్రామంలో మహిళలు వేసిన రంగవల్లిలు ఎంతగానో ఆకట్టుకున్నాయని, ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు ఎంతో ఐక్యమత్యంగా ఆటపాటల్లో పాల్గొని సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజయభాస్కర్, మోహాన్‌సింగ్, నరసింహాయాదవ్, శ్యామ్ సుందర్‌రెడ్డి, సుధాకరప్ప, ఆకుల ప్రదీప్, అభిరామ్, శ్రీధర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, గణేష్‌నాయక్, ధశరథ్‌నాయక్, అరుణ్‌నాయక్, రమేష్‌నాక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



ఎడ్లబండిని నడుపుతున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి.

## కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం: ఎంపిపి

**ఘట్‌కేసర్, జనవరి 16, ప్రభాతవార్త:**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలకు రేషన్‌బియ్యం సరఫరా చేస్తుందని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలోని రేషన్‌దుకాణాన్ని సోమవారం ఆయన సందర్శించి లబ్ధిదారునికి బియ్యం పంపిణీ చేశారు. జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం (పీడీఎస్) ద్వారా కేంద్రప్రభుత్వం ప్రతిఒక్కరికి ఐదుకిలోల చొప్పున చౌకధరల దుకాణాల దా వ్రారా నిరుపేదల ఆకలి తీర్చేందుకు అందిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు రేషన్‌బియ్యం సీఎం కేసీఆర్ ఇస్తున్నట్లుగా ప్రచారం చేస్తూ గ్రామాల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అంగన్‌వాడీలు, పాఠశాలలు, డంపింగ్ యార్డులు, వైకుంఠదామాలు, పల్లెప్రకృతివనాలు, రైతువేదికలను కేంద్రప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తుండగా బీఆర్ఎస్ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని దీనిపై బీజేపీ ద్వారా ప్రజలను చైతన్య చేయాలని ఆయన నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు కుమారస్వామి, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, బేలె సురేశ్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, లింగం, చిత్తర ంజన్, శంకర్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎదులాబాద్‌లో లబ్ధిదారునికి రేషన్‌బియ్యం అందిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి



ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళ, చిన్నారులు.



మంబాపూర్‌లో ఇంటిముందు ముగ్గులు వేస్తున్న దృశ్యం

# వైభవంగా సంక్రాంతి సంబరాలు

**తాండూరులో**
**తాండూరు, జనవరి 16, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపంగా జరుపుకునే సంక్రాంతి పండుగను తాండూరులో వైభవంగా జరుపుకొన్నారు. ప్రతి పండుగను ఒక రోజు మాత్రమే జరుపుకొంటే సంక్రాంతి పండుగను భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులపాటు జరుపుకోవడం ఆనవాయితీ. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడ సంక్రాంతి సంభరాలు అంబరాన్ని అంటేలా అత్యంత వైభవంగా జరుపుకొన్నారు. తెల్లవారక ముందే మహిళలు, ఆడపడుచులు, చిన్నారులు ఇంటి ముందు రంగు రంగుల రంగవల్లులతో, ముచ్చటైన గొబ్బెమ్మలతో తమ బోగిళ్లను అందంగా అలంకరించారు. గంగిరెద్దుల ఆట, హరిదాసుల పాటలతో సంక్రాంతి సందడి మొదలైంది. ఇంట్లో ఉన్న పెద్దా, చిన్నా అందరు ఉదయాన్నే లేచి స్నానమాచరించి పలు దేవాలయాలను దర్శించుకున్నారు. పండగను పురస్కరించుకుని మహిళలు పిండి వంటల్లో నిమగ్నమైతే చిన్నారులు, యువకులు ఏమాత్రం తేడా లేకుండా మేడలపై నుండి గాలి పటాలను ఎగురవేస్తూ ఆకాశంలో హరివిల్లును పంచారు. ఇంటికి వచ్చిన బందువులతో సరదాగా గడిపారు.

**పెద్దేముల్ మండలంలో**
**పెద్దేముల్, జనవరి 16, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలు, యువతులు ఇంటిముందు కల్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ఏర్పాటు చేసారు. యువకులు, పిల్లలు కేరింతలు కొడుతు గాలిపటాలను ఎగురవేసారు. గంగిరెద్దుల ఆటలతో, హరిదాసు సంకీర్తనలతో ఆయా గ్రామాల ప్రజలు పులకించిపోయారు. పిండి వంటలు ఆరగించి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**మర్పల్లి మండంలో**
**మర్పల్లి జనవరి 16 ప్రభాతవార్త :** మర్పల్లిలోని అన్ని గ్రామాల్లో సంక్రాతి పండుగను ఘనంగా జరుపుకున్నారు గతమూడు రోజులుగా బోగి సంక్రాంతి, కనుమ పండుగను జరుపుకున్నారు సూర్యుడు మకర రాశిలోప్రవేశించడం సంవత్సరం పాటు కష్టపడి పండించిన పంటలుఇంటికి రావడంతో రైతులు సుక సంతోషాలతో పండుగనుజరుపుకుంటారు తెల్లవారకముందే ఆడపడుచుల ఆడవిడి పిల్లల కేరింతలు రంగురంగులతోలోగిల్లు అందంగా ముస్తాబయ్యాయి గ్రామాలన్ని రంగు రంగులముగులతో చల్లని చలిలోకి రంగుల దుప్పటి కప్పుకున్నట్లు అందగా మారాయి పనగరాలకు వెళ్లిన వారు పండుగకు గ్రామాలకు రావడంతో గ్రామాలన్ని సందడి మయంగా మారాయి.



గంగిరెద్దుల ఆటలు